నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం, తెలంగాణ
24 జూన్ 2025

# చిక్కిన 'కొండ'.. రేషన్ అనకొండా

## రఘు రాములకోటలో స్పెషల్ రైడ్

**హనుమాన్ సాయి మిల్లు లో భారీగా రేషన్ బియ్యం**

**పట్టుకున్న సివిల్ సప్లై ఎన్ ఫోర్స్ మెంట్**

**జగిత్యాల రేషన్ స్మగ్లింగ్ కు బిగ్ షాక్**



డీలర్లనుండి నేరుగా మిల్లుకు చేరిన రేషన్ బియ్యం సంచులు



చిల్లర కొట్టు కొండ
అక్రమ అనకొండ

తొమ్మిది నెలల క్రితమే చెప్పిన నినాదం

**కరీంనగర్ బ్యూరో,జూన్ 23(నినాదం):** పోలీసు సహా సంబంధిత శాఖల అధికారు లందరినీ ఏళ్లతరబడి బోల్తాకొట్టిస్తున్న జగిత్యాల రేషన్ మాఫియాకు సివిల్ సప్లై ఎన్ ఫోర్స్ మెంట్ ఎట్టకేలకు చెక్ పెట్టింది. పేదల పథకం పక్కదారి పట్టొద్దని సీఎం రేవంత్ సర్కారు సంస్కరించిన సన్నబియ్యాన్ని సైతం స్మగ్లింగ్ చేస్తున్న హనుమాన్ సాయి రైస్ మిల్లుపై అధికారులు కొరడా ఝులిపించారు. అర్ధరాత్రి స్పెషల్



ఆపరేషన్ చేసి రెడ్ హాండెడ్ గా పట్టుకున్నారు. సదరు మిల్లులో నిరం తరంగా జరుగుతున్న రేషన్ బియ్యం స్మగ్లింగ్ పై ఎన్ ఫోర్స్ మెంట్ బృందం ప్రత్యేక నిఘాపె ట్టింది. రేషన్ బియ్యంతో కూడిన వాహనాలు పదుల సంఖ్యలో ఆ మిల్లులోకి వెళ్లటం పని గట్టింది. అంతిమంగా సోమవారం అర్ధరాత్రి రైడ్ చేసి సదరు మిల్లులో పెద్ద ఎత్తున రేషన్ బియ్యాన్ని పట్టుకుని స్థానిక పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు తీసుకోవడం లేదని నిరసన



**భీమదేవరపల్లి జూన్ 23 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లో తహసీల్దార్ కార్యాలయంలో భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులకు సంబంధించిన దరఖాస్తులు తీసుకోవాలని మండలంలోని వివిధ గ్రామాల రైతులు రెవెన్యూ కార్యాలయం నాకు రాగా రెవెన్యూ సదస్సులకు సంబంధించిన దరఖాస్తుల గడువు ముగిసిందని చెప్పడంతో తహసిల్దార్ కార్యాలయం ముందు రైతులు నిరసన కార్యక్రమం చేపట్టారు. రైతుల భూ సమస్యలపై రెవెన్యూ సంస్థలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించకుంటే నిరసనను ఉధృతం చేస్తామని అంబేద్కర్ సంఘం జిల్లా నాయకుడు పచ్చునూరి కరుణాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల బాబు గుగ్గులోతు రాజయ్య, రమేష్ రంగు రాజయ్య కొమురయ్య జబ్బర్ బొల్లంపల్లి లక్ష్మి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం విత్తన చట్టాన్ని తీసుకురావాలి ఎఐకెఎంఎస్ డిమాండ్




**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 23 (నినాదం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం విత్తన చట్టాన్ని తీసుకరావాలని ఎఐకెఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ కి మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా ఎఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు ఆకుల పాపయ్య మాట్లాడుతు జిల్లాలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనది రైతుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. రైతుకు ఈ సీజన్ లో విత్తనం ముఖ్యమైనది ఈనాటికి ప్రభుత్వం మూడు శాతం విత్తనాలను మాత్రమే సప్లై చేస్తే ప్రైవేట్ విత్తన కంపెనీలే విత్తనాలను అందించే దాంట్లో పై చేయిగా ఉందన్నారు. వారిచ్చే విత్తనాలు నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్ర నష్టాలకు గురై లక్షల రూపాయలు నష్టపోతున్నారని ప్రభుత్వం విత్తనం చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలి. తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా రైతులకు సరిపడా విత్తనాలను నాణ్యమైన అందించాలని, ప్రభుత్వం తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థకు ఇవ్వాల్సిన 450 కోట్ల రూపాయలు అందించి ఆ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని వారన్నారు. జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతు రైతులకు ఈ సీజన్కు ప్రభుత్వం 18 రుణాలు అందించాలంటే కేవలం 12 శాతం కూడా రైతు బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వకపోవడంతో, వారు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారని అన్నారు. అసలు బ్యాంకర్లు రైతులను అప్పు ఎగ్గొట్టే వారిగా నేరస్తులుగా చూస్తున్నారని, అన్నం పెట్టే రైతును అవమానించడం ఇది సరికాదన్నారు. కచ్చితంగా 18 శాతం రుణాలు అందించి వారికి అండగా ఉండాలని వారన్నారు. జిల్లాలో మూతపడిన చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. రైతులను మోసం చేస్తుందన్నారు. ఎన్ఎస్ఎఫ్ తో పాటు ఎన్సిఎస్ ఎఫ్ సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీ తెరిపించాలని, దాన్ని బెల్లం కేంద్రంగా మార్చి ప్రభుత్వమే నడిపించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డిశేటి సాయరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు అగ్గు ఎరన్న, సాయిలు, దేవస్వామి, శ్రీనివాస్ రెడ్డి,దేవన్న,గోపాల్, కొట్టె గంగాధర్, బుచ్చన్న, సాయినాథ్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి డిఎస్పీగా సాయి రెడ్డి వెంకట్ రెడ్డి.



**మహేశ్వరం జూన్ 23 (నినాదం న్యూస్):** కల్వకుర్తి డి ఎస్ పి ( డివిజన్ వలయాధికారి)గా సాయి రెడ్డి వెంకట్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. డిజిపి ఆఫీసు లో కంట్రోల్ రూమ్ పర్యవేక్షించే చీఫ్ ఆఫీసర్ గా పనిచేసిన ఆయన బదిలీపై కల్వకుర్తికి వచ్చారు. గతంలో కల్వకుర్తి డిఎస్పీగా పనిచేసిన పల్లె వెంకటేశ్వర్లు డిజిపి ఆఫీస్ కి బదిలిపై వెళ్లారు.

## మున్సిపల్ ఈద్గా కబ్రిస్తాన్ ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ నయీమ్ అభినందనలు తెలిపిన మిత్రబృందం



**సుల్తానాబాద్, జూన్ 23(నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ఈద్గా కబ రిస్తాన్ ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ నయీమ్ ఏ కగ్రీవంగా ఎన్నికైన ఎన్నికయ్యారు. సోమవారం మిత్రబృందం కెక్కర్ల శ్రీనివాస్ గౌడ్, ఆడపు రాజే శ్వర్, నాగరాజు, బత్తిని కృష్ణ గౌడ్ లు నూతనంగా ఉప అధ్యక్షుడిగా ఎన్నికైన నయీమ్ ను శాలు వాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలి యజేశారు.

## వివాహిత అదృశ్యం తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు



**భీమదేవరపల్లి జూన్ 23 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామానికి చెందిన మోకిడి వరుణ్ కుమార్ భార్య అయిన శ్రావణి ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయింది. శ్రావణికి వరుణ్ కుమార్తో 2016 సంవత్సరంలో వివాహం జరిగింది. ఆమె ముల్కలగుడెం, ఐనవోలు గ్రామానికి చెందిన గారంపల్లి చంద్ర రావు కుమార్తె, వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. గత కొన్ని రోజులుగా కుటుంబంలో మనస్పర్థలు నెలకొన్నాయి. ఈ ఘటనపై గారంపల్లి చంద్ర రావు ములకనూరు ఎస్ఐ కి తన కూతురు శ్రావణి అదృశ్యమైన ఘటనపై ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**నాచారం, జూన్ 23 ( నినాదం న్యూస్ ) :** నాచారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొమ్మగల్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో డా, శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బలిదాన్ దివస్ జరుపుకోవడం జరిగింది. శ్యామప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మోర్చా ప్రధాన కార్యదర్శి రవినాయక్, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి గోపాల్ గౌడ్, జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు రవికాంత్, డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు మల్క ప్రకాష్, పాదం వెంకటేష్, చంద్రమౌళి, ఆనంద్, గుప్తా, ప్రతాప్ రెడ్డి, సాయి గౌడ్, రాజి రెడ్డి, వెంకట్ నాయక్, శ్రీధర్ రెడ్డి, గోపి, నవీన్ రెడ్డి, మంజుల వాణి, లావణ్య, వరలక్ష్మి, కల్పనా, ప్రవీణ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**ఇంటింటికి సిపిఐ పార్టీ కార్యక్రమం**

**సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్ బోస్**




**జవహర్ నగర్ జూన్ 23 ( నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సిపిఐ పార్టీ రాష్ట్ర 4వ, మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ కార్యక్రమాలను వివరిస్తూ ఇంటింటికి సిపిఐ పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్ బోస్. ఈ సందర్భంగా విఎస్ బోస్ మాట్లాడుతూ పేదల కోసం కార్మికుల కర్షకుల కోసం నిరంతర సేవలు చేస్తూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన నాటి నుంచి సిపిఐ పార్టీ 4వ, మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ పోరాటాల పటిమను వివరిస్తూ మహాసభకు దాతలు విరాళాలు ఇచ్చి పార్టీ ఘనత వహించిన మహాసభలను ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్, శంకర్ రావు, ని

### అనుమతులు లేని పాఠశాలలపై

## కఠిన చర్యలు తీసుకోండి

### ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్.



**చేవెళ్ల జూన్ 23( నినాదం న్యూస్):** అనుమతులు లేని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ అన్నారు. సోమవారం చేవెళ్ల మండల విద్యాధికారికి ప్రైవేటు పాఠశాల దోపిడిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009 విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమ లు చేయాలన, పేద విద్యార్థులకి 25 శాతం ప్రయి వేట్ పాఠశాలల్లో అవకాశం కల్పించాలని అన్నారు. అనేక ప్రయివేట్ స్కూల్స్ విద్యను లాభసాటి సాధనంగా మార్చి, విద్యార్థుల భవిష్యత్తు తో ఆటల ఆడుతున్నారు . ఇలాంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యా వ్యాపారీకరణ, అధిక ఫీజుల వసూళ్లపై దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. ట్యూషన్ ఫీజు, రవాణా ఫీజు, యూనిఫాం, పుస్తకాలు, స్పోర్ట్స్, ఈవెంట్లు లాంటి పేర్లతో అధిక ఛార్జీలు వసూళ్లు చేయవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు సమీర్ ,చందు, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ నాయకులు చరణ్ గౌడ్,చిరంజీవి, శివ, దుర్గ ప్రసాద్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## వానలు పడాలే



దండిగా వానలు పడాలే
ధరణి మురవాలే
వానలు పడాలే
వాగు వంకలు నిండాలే!!

పచ్చని పైరు పంటలు పండాలే
చెరువులు నిండాలే
చేపలు దండిగా ఉండాలే
బావులు నిండాలే
బాగా పంటలు పండాలే!!

కర్షకుని కష్టాలు తీరాలే
కర్షకుడు కడుపు నిండా తినాలే
ధరణిలో దండిగా పంటలు పండాలే
అవనిలో అందరూ మురవాలే!!

పల్లెలు పచ్చగా ఉండాలే
పశువుల గాసం దొరకాలే
బాగా వానలు పడాలే
బంగారు పంటలు పండాలి
వానతో వ్యవసాయం ముందుకు సాగాలి
ధరణిలో జనమంతా సంతోషంగా
ఉండాలే !!



దేవులపల్లి రమేశ్
నంగునూర్, సిద్దిపేట జిల్లా
9963701294.

# తెలుగు కథకు ప్రపంచ గుర్తింపు తెచ్చిన పాలగుమ్మి

## పాలగుమ్మి పద్మరాజు జయంతి

తెలుగు కథా సాహిత్యంలో ప్రముఖ రచయిత పాలగుమ్మి పద్మరాజు. అయన తన జీవిత కాలమంతా రచనలతోనే జీవనం సాగించారు. పాలగుమ్మి పద్మరాజు 1915 జూన్ 24న పశ్చిమ గోదావరి జిల్లా, అత్తిలి మండలంలోని తిరుపతిపురంలో జన్మించారు. విద్యాభ్యాసం స్వస్థలంలోనూ, ఇతర ప్రాంతాల లోనూ పూర్తి చేసుకున్న ఆయన 1939వ సంవత్సరం నుండి 1952 వరకు కాకినాడలోని పీ.ఆర్. ప్రభుత్వ కళాశాలలో సైన్సు లెక్చరర్గా విధులు నిర్వహించారు.
తన పంతొమ్మిదో యేట నుంచే రచనలు మొదలు పెట్టారు. మొదట ఛందోబద్ధంగా పద్యాలు రాసి తర్వాత వచనం లోకి వచ్చారు. పాలగుమ్మి పద్మరాజు తన సాహిత్య జీవన యానంలో 60 కథలు, ఎనిమిది నవలలు, 30 కవితలు... ఇంకా లెక్కలేనన్ని నాటికలు మరియు నాటకాలను రచించారు. ఆయన రాసిన 60 కథలలో గాలివాన, పడవ ప్రయాణం, ఎదురు చూసిన ముహూర్తం అనే మూడు సంపుటాలుగా వెలువడ్డాయి.

తెలుగు మీద ఎంత పట్టు ఉందో ఇంగ్లీష్ మీద కూడా అంతే అధికారం ఉంది. అందుకే తాను రాసిన కథానికలను తానే ఆంగ్లంలోకి తర్జుమా చేసుకునే వారు. ఆ క్రమంలోనే 1958లో అంతర్జాతీయ కథానికల పోటీలో 'గాలివాన' కథ రాసి పంపితే బహుమతి వచ్చింది.

"గాలివాన" తెలుగు కథను ప్రపంచ సాహితీ చరిత్రలో సగౌరవంగా నిలబెట్టిన ఘనత పాలగుమ్మికే చెందుతుంది. ఈ కథను ప్రపంచం లోని అనేక బాషలలోకి అనువదించారంటే ఆ నవల సాహితీ ప్రపంచంలో ఎంతగా




పేరు తెచ్చుకుందో అర్థం అవుతుంది. అయన మొదటి కథ "సుబ్బి". ఎన్నో కథలు రాసినప్పటికీ వాటిలో ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చిన కథ "గాలివాన" మాత్రమే. ఈ కథ 1952వ సంవత్సరంలో న్యూయార్క్లోని "హెరాల్డ్ ట్రిబ్యూన్"వారు నిర్వహించిన ప్రపంచ కథల పోటీలలో రెండువ బహుమతిని గెలుచుకుంది.

ఈ పోటీలకు మొత్తం 23 దేశాల నుంచి 59 కథలు ఎంపిక కాగా, అందులో భారత దేశం నుంచి మూడు కథలు ఎంపికవగా.. అందులో గాలివాన ఒకటి.

అలా తెలుగు కథను ప్రపంచ సాహితీ చరిత్రలో సగౌరవంగా నిలబెట్టిన ఘనత పాలగుమ్మి పద్మరాజుకే చెందుతుంది. ఆయన రాసిన నవలలో బతికిన కాలేజీ, నల్లరేగడి, రామరాజ్యానికి రహదారి, రెండో అశోకుడి మూన్నాళ్ల పాలన మొదలైన రచనలు ముఖ్యమైనవి.

ఆయన రాసిన కవితలు, పద్యాలు, పాటలు, కథానికలు, నవలలు. రేడియో నాటకాల గురించి అందరికీ తెలిసినా సినిమా రచనల గురించి చాలా మందికి తెలియదు. ఆయన సినిమా ప్రవేశం కృష్ణశాస్త్రి ద్వారా జరిగింది. నాటికే దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు సినిమాలకు పాటలు రాస్తున్నారు. బిఎన్రెడ్డి సినిమా తీయాలనుకున్న సంగతి తెలిసి పద్మరాజుకు కబురు చేస్తే మద్రాసు వెళ్లారు. 1954వ సంవత్సరంలో ప్రముఖ తెలుగు సినిమా నిర్మాత బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి, తాను వాహినీ పతాకం కింద నిర్మించిన "బంగారు పాప" అనే చిత్రానికి మాటలు రాయమని పద్మరాజును కోరారు. అప్పటి నుంచి దాదాపు మూడు దశాబ్దాల పాటు అనేక సినిమాలకు కథలు, పాటలు పాలగుమ్మి కలంనుంచి జాలు వారాయి. 'బంగారుపాప' సినిమాలో కోటయ్య పాత్ర ఎస్వి రంగారావుకు చాలా పేరు వచ్చింది. 'ఇటువంటి పాత్ర మళ్లీ నాకు దొరకలేదు' అని ఎన్నోసార్లు చాలామందితో సంబరంగా అనేవారట. ఆ తరవాత 'రంగుల రాట్నం' చిత్రానికి కథ మాటలు రాశారు. ఆ కథకు నంది అవార్డు వచ్చింది. రంగుల రాట్నం నటుడు చంద్రమోహన్ పాత్రకు ప్రాణం పోసి, ఆయనను చిత్ర సీమలో నిలబెట్టింది. తర్వాత భావ నారాయణ తీసిన 'గోపాలుడు భూపాలుడు' జానపద చిత్రానికి కథ, మాటలు అందించారు. మురారి నిర్మాణంలో వచ్చిన 'సీతామాలక్ష్మి' చిత్రానికి స్క్రీన్ప్లే రాశారు. సినిమా అంటే అవగాహన ఉండి పాటలు, మాటలు, కథ, దర్శకత్వం, స్క్రీన్ప్లే, సంగీతం,.. అన్ని శాఖల లోనూ పని చేశారు. దేవుడిచ్చిన భర్త, బికారి రాముడు... చిత్రాలకు దర్శకత్వం వహించారు. మొత్తం 30కి పైగా సినిమాలకు పని చేశారు. ఎడిటింగ్, ప్రాసెసింగ్, బ్లాక్ అండ్ వైట్ నుంచి కలర్ దాకా అన్నీ చూసి నేర్చుకున్నారు. శ్రీరాజేశ్వరీ విలాస్ కాఫీక్లబ్ సినిమాకు పాటలు రాయడానికి కృష్ణశాస్త్రి రావడం కొంచెం ఆలస్యం అయితే పద్మరాజు తో ఒక పాట రాయించారు, అదే 'రాకోయీ అనకోని అతిథి'. అంతకు ముందే 'భక్త ప్రహ్లాద' చిత్రానికి 'జననీ వర దాయనీ భవానీ' అనే గీతం కూడా రచించారు.

దాసరిగారితో చాలా సినిమాలు చేశారు. దాసరి, పద్మరాజును 'మా గురువు గారు' అనే వారు. దాసరి, పద్మరాజు వద్ద రైటర్గా పని చేశారు. దాసరి ఒకేసారి నాలుగైదు సినిమాలు తీయడం వల్ల పద్మరాజు సలహాలను ఎక్కువగా అడిగేవారు.

తరువాత భక్త శబరి, బంగారు పంజరం లాంటి అనేక సినిమాలలో పాలగుమ్మి పనిచేసినా... తన సినిమాలు విమర్శకుల ప్రశంసలు పొందినా, వ్యాపారపరంగా నష్టాలను చవి చూశాయి. పాలగుమ్మి దర్శకుడిగా "బికారి రాముడు" అనే సినిమాను తీసినా అది కూడా



విజయవంతం కాలేదు.

ఆ తరువాత పాలగుమ్మి నవల "నల్లరేగడి"ని "మాఊరి కథ" అనే పేరుతోనూ, "పడవ ప్రయాణం" అనే కథను "స్త్రీ" పేరు తోనూ సినిమాలు తీశారు. సాహితీ వినీలాకాశంలో వెలుగులు విరజిమ్ముతూ, ప్రత్యేక గుర్తింపు పొందిన అచ్చ తెలుగు రచయిత పాలగుమ్మి పద్మరాజు 1983 ఫిబ్రవరి 27న మరణించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం। 24 జూన్। 2025


# అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లండి

## నాయకులకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పిలుపు

**దమ్మపేట, జూన్ 23 (నినాదం న్యూస్) :** రైతు భరోసా నిధుల జమ అయినా సందర్భంగా మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను గ్రామ ప్రజలకు చేరవేయడంలో నాయకులు విఫలం అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలను ప్రజలోకి తాను ఒక్కడినే తీసుకెళ్తే సరిపోదని గ్రామాలలో స్థానిక నాయకులు సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి నాయకుడికి ఉందని తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద నియోజకవర్గంలో వేలాది మంది రైతుల ఖాతాల్లో పెట్టుబడి సహాయం నేరుగా జమ చేసినప్పటికీ నాయకులు ఎక్కడ కూడా సంబరాలు జరపకపోవడం బాధాకర విషయమని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని ప్రతి నాయకుడు సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. అశ్వరావుపేట





నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించి రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. ఈ సందర్భంగా రైతు భరోసా నిధులు జమ అవడం పట్ల నియోజకవర్గ రైతుల తరుపున హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, సొసైటీ చైర్మన్ ఏలిన రాఘవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్, ఆయిల్ ఫామ్ కమిటీ అడ్వైజర్ మెంబర్ ఆలపాటి శ్రీరామచంద్ర ప్రసాద్, జిల్లా దిశా కమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు, రైతు సంఘాల నాయకులు, సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కార్యదర్శి బదిలీపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు



**ఖమ్మం, జూన్ 23 (నినాదం న్యూస్) :** పువ్వాడ ఉదయం నగర్ కాలనీ గ్రామ కార్యదర్శి బదిలీ అంశంపై సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ సందర్భంగా వీర నారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం గ్రామ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న వ్యక్తి గ్రామంలో అనేక కబ్జాలకు పాల్పడటం, గ్రామసభలు నిర్వహించకపోవడం, పంచాయతీ నిధులను దుర్వినియోగపర్చటం, లంచాలు మరగడం, దొంగ పట్టాలు జారీ చేయడం, దొంగ ధ్రువపత్రాల ద్వారా కరెంటు మీటర్లకు, ఇంటి నెంబర్లను సృష్టించడం చేశాడని వినతి పత్రంలో ఆరోపించారు. గతంలో అనేక ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని, గ్రామ కార్యదర్శి బదిలీ చేయమని ఆర్డర్లు ఉన్నప్పటికీ బదిలీ చేయకపోవడం గురించి వివరంగా వినతి పత్రంలో ప్రస్తావించారు. ఇటీవల బదిలీ అయిన జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ గ్రామ కార్యదర్శి పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో బదిలీ చేయాలని ఆదేశించిన విషయాన్ని వినతి పత్రంలో పేర్కొన్నారు. గతంలోనే ఈ గ్రామ కార్యదర్శిని ఈ ఆరోపణ క్రమంలో ఇక్కడి నుండి బదిలీ చేసిన తిరిగి ఇక్కడికే పోస్టింగ్ తెచ్చుకున్న విషయాన్ని తెలిపారు. ఖమ్మం నగరం మమత కాలేజీ సమీపంలోని రామచంద్రయ్య నగర్‌లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న నిరుపేదల ఇళ్లకు ఇంటి నెంబర్లు కేటాయించడంతోపాటు కరెంటు మీటర్లు పెట్టాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా పంచాయతీ అధికారికీ ఈ విషయంపై ప్రశ్నిస్తూ వెంటనే ఈ అంశాన్ని పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన బృందంలో వీరనారీ మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు బద్రు నాయక్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల నాయకులు పగిడిపల్లి నాగేశ్వరరావు, నాయకులు సరోజిని, త్రివేణి, రామన్న, రేణుక, యాకేష్, సంజీవరావు, అఖిల్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



**మల్లాపూర్, జూన్ 23 (నినాదం న్యూస్) :** మొగిలిపేట్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సోమవారం లైఫ్ కేర్ మెడికల్ యాజమాన్యం స్వచ్ఛంద సేవకుడు తోకల రాజు విద్యార్థులకు అవసరమైన నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్తు ఉజ్వలమవుతుందన్నారు. సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని చదువు చాలా గొప్పదని దానికి కులం, మతం, జాతి అనే తేడాలు ఉండవని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు అందించడంతో తోకల రాజును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేముల శ్రీనివాస్, విడిసి చైర్మన్ వంగ శ్రీనివాస్ రెడ్డి, రైటర్ గంగుల శ్రీనివాస్, సభ్యులు గాండ్ల శ్రీనివాస్, పీట్ల సాయిరాం, గంగుల జగదీశ్వర్, ఎల్ల అనిల్, ఉపాధ్యాయులు కృష్ణవేణి, బబ్బూరి రాజేందర్, సుమిత్రదేవి, స్రవంతి, నందిని తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**మల్లాపూర్, జూన్ 23 (నినాదం న్యూస్) :** మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు తీసుకున్న 20 మంది సోమవారం రోజు భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు ఏఎంసీ చైర్మన్ పుష్పలత నర్సయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పంచాయతీ సెక్రటరీ నారాయణరెడ్డి కలిసి కొబ్బరికాయ కొట్టి ఇంటి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రేగుంట మాజీ ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్లు లక్ష్మారెడ్డి, దేవయ్య, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజా తిరుపతి, అంజయ్య, గంగాధర్, నరేష్, నారాయణ, డీలర్ నర్సయ్య, మోహన్, గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలపై ప్రజావాణిలో ఫిర్యాదు

### నిబంధనలు పాటించని పాఠశాలపై చర్యలు తీసుకోండి

### బి.ఎస్.పి హుస్నాబాద్ ఇంచార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్



**హుస్నాబాద్ జూన్ 23 (నినాదం న్యూస్) :** హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు బుక్స్ ఇతర మెటీరియల్స్ విద్యాశాఖ నుండి ఏ రకమైన అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్కు ప్రజావాణిలో హుస్నాబాద్ బహుజన్ సమాజ్ పార్టీ ఇంచార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఫిర్యాదు చేశారు. గతంలోనూ హుస్నాబాద్ మండల విద్యాధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలుపుతూ, స్కూల్ బుక్స్ బ్యాగ్స్ షూస్ ఇతర మెటీరియల్స్ అమ్ముతూ ప్రభుత్వానికి జీఎస్టీ ఎగవేస్తున్నారని అన్నారు. ఫీజుల విషయంలో కూడా నియంత్రణ లేకుండా వసూలు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. కొన్ని ప్రైవేటు పాఠశాలలకు ప్లే గ్రౌండ్ కూడా లేకుండా నడుపుతున్నారని అన్నారు. హుస్నాబాద్ లోని ప్రవేటు పాఠశాలలపై తనిఖీలు చేసి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పాఠశాలలపై తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.

## బైక్ అదుపుతప్పి... విలేఖరి మృతి





**భీమదేవరపల్లి జూన్ 23 (నినాదం న్యూస్) :** హనుమకొండ జిల్లా భీమదేవర పల్లి మండలం గట్ల నర్సింగాపూర్ శివారులో మోటార్ సైకిల్ అదుపుతప్పి రోడ్డు పక్కన గుంతలో పడి విలేఖరి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్కతుర్తి మండలం జగన్నాథపూర్ గ్రా మానికి చెందిన చిర్ర సుదర్శన్ (60) హుజురాబాద్‌లో ఓ పత్రికలో విలేకరిగా చేస్తూ, ఊరిలో ఆర్ఎంపీగా సేవలందిస్తున్నారు. ఆదివారం హుస్నాబాద్‌లోని బంధువుల ఇంటికి ఫంక్షన్‌కి వెళ్లాడు. అదే రోజు రాత్రి సుమారు 8:30 గంటలకు బైక్ పై తిరిగి వస్తుండగా గట్ల నర్సింగాపూర్ బస్‌స్టాప్ దాటిన తర్వాత మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన కాలువలో పడిపోయాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కొడుకు చిర్ర విజయ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు.

# వైరా టీఎస్‌డబ్ల్యూ ఆర్ఎస్‌లో దాష్టీకం..

## విద్యార్థినిపై విచక్షణారహితంగా దాడి



**వైరా జూన్ 23 (నినాదం న్యూస్) :** వైరాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో జరిగిన ఘోర సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని గ్రౌండ్ యూనిఫామ్‌కు సంబంధించిన టీ షర్టు వేసుకోలేదని పీడీ జుట్టు మేలేసి గ్రౌండ్‌లో ఈడ్చి కెళ్ళి విచక్షణారహితంగా దాడి చేసింది. అయితే మూడు నెలల తర్వాత ఈ విషయం వెలుగులోకి వచ్చింది. విద్యార్థిని తల్లిదండ్రులకు ఈ విషయం చెప్పకుండా పీడీ బెదిరింపులు పాల్పడ్డింది. ఈ పాఠశాలలో గత విద్యా సంవత్సరం 8వ తరగతి చదివిన హేమీమా పై పిడి శ్రీదేవి విచక్షణారహితంగా దాడి చేశారు. గార్ల మండలం పోచారం గ్రామానికి చెందిన మరికంటి హేమీమా గత విద్యా సంవత్సరం ఈ పాఠశాలలో 8వ తరగతి చదివింది. అయితే గత ఏప్రిల్ నెలలో డ్రిల్ కు విద్యార్థిని హేమీమా యూనిఫామ్ కు సంబంధించిన టీ షర్టును గ్రౌండ్ కు వేసుకొని రాలేదు. దీంతో విచక్షణ కోల్పోయిన పీడి శ్రీదేవి హేమీమా జుట్టును మెలివేసి గ్రౌండ్ లో ఈడ్చుకొని వెళ్లారు. అంతటితో ఆగకుండా ఆ విద్యార్థిని పై విచక్షణారహితంగా దాడి చేశారు.దీంతో ఆ విద్యార్థిని అప్పట్లో అనారోగ్యానికి గురైంది. తోటి విద్యార్థుల ముందు తనను గ్రౌండ్‌లో ఈడ్చు కెళ్ళి తీవ్రంగా కొట్టటంతో మనస్థాపాన్ని గురైన విద్యార్థిని హేమీమా చేతిని బ్లేడుతో కోసుకుంది. దీంతో భయాందోళన చెందిన పాఠశాలలోని ఉపాధ్యాయురాలు ఆ విద్యార్థిని పెద్దమ్మ నంద్రు నిర్మల ఇంటికి పంపించారు. విషయం తల్లిదండ్రులు తెలిస్తే ఇబ్బంది అవుతుందని తెలిసి పెద్దమ్మ ఇంటికి హేమీమాను పంపించారు. అయితే పాఠశాలలో జరిగిన దాడి విషయాన్ని ఎవరికీ చెప్పొద్దని ఆ విద్యార్థినిని పీటీ శ్రీదేవి బెదిరించారు. పెద్దమ్మ ఇంట్లో రెండు రోజుల్లో ఉన్న హేమీమా తమ తల్లిదండ్రుల ఇంటికి వెళ్ళింది. అయితే హేమీమా తల్లి కల్పన అనారోగ్య సమస్య అనుకొని విద్యార్థినికి సర్ది చెప్పి మరల పాఠశాలకు పంపించింది. అయితే ఈ విద్యా సంవత్సరం 9వ తరగతి చదివేందుకు వైరా టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ కు వెళ్లేందుకు హేమీమా నిరాకరించింది. ఈ పాఠశాల పేరు చెబితేనే విద్యార్థిని భయంతో వణికిపోతుంది. చివరకు తల్లిదండ్రులు బతిమిలాడి ఈనెల 18వ తేదీన పాఠశాలకు తీసుకువచ్చారు. ఆ సమయంలో హేమీమా స్నేహితురాలు ఆమె తల్లి కల్పనకు మూడు నెలల క్రితం పిడి శ్రీదేవి దాడి చేసిన విషయాన్ని చెప్పారు. దీంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. తమ పాపపై ఎందుకు దాడి చేశారని అదే రోజు ప్రిన్సిపాల్ సమతను హేమీమా తల్లి కల్పన ప్రశ్నించింది. అయితే పీడి శ్రీదేవి సెలవులో ఉన్నారని ఈనెల 23న పాఠశాలకు వస్తే ఆమెతో మాట్లాడదామని ప్రిన్సిపాల్ సమత విద్యార్థిని తల్లికి చెప్పింది. దీంతో సోమవారం పాఠశాలకు వచ్చిన హేమీమా తల్లిదండ్రులు ఆందోళన చేశారు. తమ పాపపై విచక్షణారహితంగా పిడి శ్రీదేవి ఎందుకు దాడి చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరకు ప్రిన్సిపాల్ సమత విలేకరుల సాక్షిగా తప్పు జరిగింది క్షమించాలంటూ వేడుకున్నారు. అయితే హేమీమాను చితకబాదిన పిడి శ్రీదేవి కనీసం క్షమాపణ కూడా చెప్పలేదు. అంతేకాకుండా హౌస్ మేడం ఆ విద్యార్థినిపై అనవసరమైన అబాండాలు వేసి తల్లిదండ్రులను బెదిరించేందుకు ప్రయత్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థినిని చితకబాదిన టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలిపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు

**మల్లాపూర్, జూన్ 23 (నినాదం న్యూస్) :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని మల్లాపూర్ ఎస్సై రాజు సూచించారు. మెట్ పల్లి సిఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో, మండలంలోని స్థానిక మోడల్ స్కూల్ లో పోలీస్ యొక్క చట్టాల పై, సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలనపై, షీ టీం పై పోలీస్ కళాబృందం చే, విద్యార్థులను చైతన్యం చేశారు. ఆకతాయిలు వేధిస్తే వెంటనే షీటీంలకు సమాచారం అందించాలని అన్నారు. ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తం గా ఉండాలని కోరారు. విద్యార్థినిలు సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ కళాబృందం జగిత్యాల కళాకారులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

### బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్

**ఆళ్లపల్లి జూన్ 23 నినాదం న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించి కార్యదర్శులకు, ఎంపీడీవో శ్రీనివాస్ కు ఇందిరమ్మ ఇండ్లు అర్హత కలిగిన ప్రతి పేదవాడికి మంజూరు చేయాలని సైడ్ కాలవలో చెత్త చెదారం పిచ్చి మొక్కలు వెంటనే తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని తదితర గ్రామ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, ప్రధాన కార్యదర్శి ఎస్కె బాబా, రెండో వార్డు సభ్యులు మహమ్మద్ ఖయ్యూం, ఆరిఫ్, సోషల్ మీడియా అధ్యక్షుడు ఆదం, ప్రచార కార్యదర్శి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం వద్ద పెన్షనర్ల ఆందోళన



**ఖమ్మం, జూన్ 23 (నినాదం న్యూస్) :** పెన్షనర్ల హక్కులకు భంగం కలిగే విధంగా కేంద్ర ప్రభుత్వం గత మార్చి నెలలో పెన్షన్ సవరణల బిల్లును ఆమోదించింది. ఈ బిల్లు చట్టంగా రూపొందితే లక్షలాది మంది పెన్షనర్లు తీవ్రంగా నష్టపోతారని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు, టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరు శ్రీనివాసరావు ఆందోళన వెలిబుచ్చారు. ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన పెన్షనర్ల నిరసన ధర్నాలు వారు పాల్గొని మాట్లాడుతూ పెన్షన్ సవరణల బిల్లు వలన పెన్షనర్లే కాకుండా ఉద్యోగస్తులకు కూడా తీవ్ర నష్టం జరుగుతుందని భవిష్యత్తులో పిఆర్సి ఆర్థిక ఫలాలు అందకుండా పెన్షనర్లను అనేక రకాలుగా విభజించే పరిస్థితులు రానున్నాయని పే రివిజన్ ద్వారా వచ్చే ఆర్థిక ఫలాలను సీనియర్లకు అందించకుండా జూనియర్లకు అందిస్తూ వారి మధ్య విభేదాలు ఏర్పడడానికి ఇటీవల ఆమోదించిన సవరణల బిల్లు ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ దేశవ్యాప్త పిలుపులో భాగంగా లేడు రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో పెన్షనర్లు తమ హక్కులను రక్షణ కోసం ఆందోళన చేపట్టారని అన్నారు. ఈ ఆందోళనకు సంపూర్ణ మద్దతును తెలుపుతూ భవిష్యత్తులో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య, జిల్లా కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడుతూ నేడు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో పెన్షనర్లు ఇటీవల సవరించిన పెన్షన్ సవరణల బిల్లును వెంటనే నిలుపుదల చేసి పెన్షనర్లు హక్కులను రక్షించాలని కోరారు. పెన్షనర్ల మధ్య విభేదాలు సృష్టించవద్దని ఆర్థిక ఫలాలు అందరికీ సమానంగా అందించాలని అన్నారు. పేరు రివిజన్ కమిటీ ఆర్థిక ఫలాలు అందరికీ వర్తించే విధంగా చట్టం రూపొందించి పెన్షనర్ హక్కులకు భంగం కలిగే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు . ఉద్యోగ విరమణ తేదీ ఆధారంగా పెన్షనర్లను వివిధ రకాలుగా వర్గీకరించవద్దని వృద్ధాప్యంలో అనేక అవసరాలు ఉన్న సందర్భంలో పెన్షన్ తగ్గించడం లేదా పి ఆర్ సి ఫలాలు నిరాకరించడం లాంటి చర్యలను ప్రభుత్వాలు చేపట్టవద్దని పేర్కొన్నారు. వెయ్యి మంది పెన్షనర్లతో కూడిన సంతకాలను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పంపించాలని వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు అందించడం జరిగింది. నిరసన ధర్నా అనంతరం ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి 45 పేజీలతో కూడిన జిల్లా వ్యాప్త పెన్షనర్ల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీకి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టి.జనార్దన్‌రావు, కోశాధికారి డి.కె.శర్మ, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ఆర్ దుర్గాదేవి, జిల్లా కార్యదర్శి తాళ్లూరి వేణు, జిల్లా నాయకులు పి.సాంబశివరావు, కాజా మొయినుద్దీన్, ఎస్ పూర్ణచంద్రావు, పి.రాజారావు, కూతురు కృష్ణమూర్తి, చెల్లి బాబురావు, వి.బాబురావు, ఖమ్మం నగర శాఖ నాయకులు రాధాకృష్ణ, ఆర్.వెంకటనారాయణ, బసవరావు కృష్ణమూర్తి, ఆదినారాయణ, యు.వెంకటేశ్వర్లు, గురవయ్య, వెంకటేశ్వర్లు, రమేష్, శంకర్ మరియు రిటైర్డ్ పోలీస్ సంఘం, జిల్లా బాధ్యులు ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మండలంలో బీఆర్ఎస్ నాయకుల నిరసనలు

### గ్రామాలల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

### బీఆర్ఎస్ నాయకుల డిమాండ్





**దమ్మపేట, జూన్ 23 (నినాదం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సూచనతో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ఆదేశాల మేరకు మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 31 గ్రామ పంచాయతీలలో గ్రామ పార్టీ శ్రేణులందరు వారి గ్రామాలలో నెలకొన్న సమస్యలపై పంచాయతీ కార్యాలయ ముందు కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక నినాదలతో నిరసన తెలియజేసి, పంచాయతీ కార్యదర్శలకు గ్రామ సమస్యలను వివరిస్తూ వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉన్న తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం వర్షాకాలం రాగానే పారిశుద్ధ్య కార్యక్రమాలపై దృష్టి పెట్టడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు మోస పూరిత వాగ్దానాలను ఇచ్చి గద్దెనెక్కిన ఈ ప్రభుత్వం టైం పాస్ రాజకీయాలతో ప్రజల జీవితాలతో ఆడుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచినప్పటి నాటి నుండి నేటి వరకు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్న చందాగా గ్రామాల పరిస్థితి మారిందని, కనీసం మురికి గుంటల వద్ద బ్లీచింగ్ చేల్లే పరిస్థితి కూడా ఈ ప్రభుత్వం లో కరువైయిందన్నారు. వర్షాకాలం సీజన్ కావడంతో దోమలు, ఈగలతో ప్రజలు విష జ్వరాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని, విచారం వ్యక్తం చేశారు. మంచినీటి బావులలో ఇప్పటివరకు కనీసం బ్లీచింగ్ కూడా చల్ల లేదని, ప్రజలు కలుషితమైన నీటిని తాగడం వల్ల అనారోగ్యంతో పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రాత్రిపూట వీధిలైట్లు కూడా వెలగకపోవడంతో పురుగు పుట్ర కుట్టి ప్రాణాలు పోయే పరిస్థితి ఉందని అన్నారు, రోడ్లన్నీ చెత్తాచెదారులతో నిండి కంపు కొడుతున్నాయని అన్నారు. గ్రామపంచాయతీ వర్కర్లకు సరైన జీతాలు ఇవ్వకపోవడంతో వాళ్ళు కూడా ఆర్థికంగా ఇబ్బందులు ఎదురు కుంటున్నారని అన్నారు, తక్షణమే నిలిచిపోయిన పంచాయతీ నిధులను విడుదల చేయాలని ఈరోజు బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు.

### గ్రామాలలో అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలి

అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, సైడ్ కాలువాలలో చెత్తా, చెదారం పిచ్చి మొక్కలను తొలగించి బ్లీచింగ్ చల్లాలని, మంచినీటి బావులు నీరు నిల్వ ఉన్నచోట బ్లీచింగ్ చల్లించి వీధిలైట్లు వేయించాలని, అలాగే ఇండ్లల్లోని చెత్తను ప్రతిరోజు సేకరించి డంపు యార్డులకు తరలించాలని, దోమల నివారణకు చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలని, పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న గ్రామపంచాయతీలలో స్పెషల్ ఆఫీసర్లను నియమించి తక్షణమే అక్కడ సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తూ, మండలంలోని 31 గ్రామ పంచాయతీ కార్యాలయల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దొడ్డా రమేష్, నియోజకవర్గ నాయకులు సోయం విరభద్రం, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన యేసు బాబు, జిల్లా నాయకురాలు తూత నాగమణి, మాజీ సర్పంచ్ బెల్లం నాగమణి, సంకి వెంకటరమణ, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీను, మండల యూత్ అధ్యక్షులు సత్య, సీనియర్ నాయకులు జలగం వాసు, నాయకపోడు సంఘం జిల్లా అధ్యక్షులు రావుల శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రావూరి వీరయ్య, మద్దెల పుల్లారావు, తుమ్మల లక్ష్మణ్ రావు, బేతిని నాగేశ్వరరావు, యలమంచి చంద్రశేఖర్, రెడ్డిమాళ్ళ నాగయ్య, చక్రదరావు, అబ్దుల్ జిన్న, పాకనాటి శ్రీను, మాజీ సర్పంచ్లు రూప్ సింగ్, సున్నం రాము, ఊకే వెంకటేశ్వరావు, కాకా నాగమణి పానుగంటి లోకేష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### -వెంకటేష్ దోత్రే, జిల్లా కలెక్టర్



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూన్ 23(నినాదం న్యూస్):** విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం ఆభరణాలు జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒలంపిక్ డే రన్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతూ పాటు క్రీడలలో కూడా రాణించాలన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణతో పాటు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని, చదువులో ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. విద్యార్థులు ఆర్థిక ఉన్న క్రీడను ఎంచుకొని చదువు తో పాటు రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఒలంపిక్ డే రన్ ర్యాలీ జిల్లా కేంద్రంలోని చిల్డ్రన్ పార్క్, కొమురం భీం చౌక్, అంబేద్కర్ చౌరస్తా, బస్టాండ్ మీదుగా సాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా సర్వీసులు శాఖ అధికారి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మణెమ్మ, జిల్లా గిరిజన క్రీడల అధికారి మీనారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి



**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 23(నినాదం న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో మాట్లాడారు.సిపిఐ జిల్లా కార్యదర్శి గా రామడుగు లక్ష్మణ్ ను 2 వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పేర్కొన్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు సంపూర్ణంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా రాజకీయాలకతీతంగా ఎంపిక చేయాలని కోరారు.వృద్ధాప్య,వికలాంగుల, వితంతు పెన్షన్ ల కోసం దరఖాస్తులు తీసుకొని అర్హులకు పెన్షన్ లు ఇవ్వాలని పేర్కొన్నారు. డిమాండ్ చేశారు.సిపిఐ జిల్లా కార్యవర్గం రామడుగు లక్ష్మణ్,మిట్టపల్లి వెంకట స్వామి,బొల్లం పూర్ణిమా నియమించారు.

## వర్షాలు కురవాలని కప్ప తల్లి ఆట...



**జమ్మికుంట, జూన్ 23 (నినాదం న్యూస్):** జూన్ మాసం పూర్తవుతున్నప్పటికీ వరుణదేవుడు కరుణించకపోవడంతో చిన్న పెద్ద అందరు కలిసి గ్రామంలో వర్షాలు కురవాలని గ్రామదేవతలకు పూజలు చేశారు. సోమవారం ఇల్లందకుంట మండలంలోని మర్రివాని పల్లి గ్రామంలో గ్రామస్తులందరూ రోకలి బండకు కప్పను కట్టి ఇంటింటికి తిరుగుతూ కప్పతల్లి ఆటలు ఆడారు. అదేవిధంగా గ్రామంలోని మహిళలు హనుమాన్ దేవాలయం తో పాటు గ్రామదేవతల విగ్రహాలను జలముతో అభిషేకించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఈసారి రుతుపవనాలు ముందుగానే వస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపిన సందర్భంగా రైతులు దుక్కి దున్ని పత్తి విత్తనాలను నాటినారని అప్పటినుండి వర్షాలు లేకపోవడంతో లక్షలాది రూపాయలు రైతులకు నష్టం వాటిల్లిందని వర్షాలు లేకపోవడంతో విత్తనాలు మొలుకెత్తలేదని వారు తెలిపారు. వర్షాలు సకాలంలో కురవాలని కప్పతల్లి ఆట గ్రామ పెద్దల సూచనతో కార్యక్రమం నిర్వహించామని ఆ దేవుడి దయ వల్ల వర్షాలు సకాలంలో కురవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు శంకరయ్య అనారోగ్యంతో మృతి



**జమ్మికుంట, జూన్ 23 (నినాదం న్యూస్) :** ఎంతో మంది పేద విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పి ఉన్నత శిఖరాలకు చేర్చిన రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు కొండపాక శంకరయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్, ప్రధానోపాధ్యాయులు కొండపాక శంకరయ్య కొంత కాలంగా క్యాన్సర్ తో బాధపడుతూ హుజురాబాద్ పట్టణంలోని తన నివాసంలో సోమవారం మధ్యాహ్నం మృతి చెందాడు. వేలాది మంది విద్యార్థులకు విద్యాబుద్దులతో పాటు, సమాజంలో ఉన్న వివక్ష, అణిచివేతలు, అసమానతలు రూపు మాపాలని కోరుకున్న మహోన్నతమైన వ్యక్తి అని శంకరయ్య స్నేహితులు, గ్రామస్థులు తెలిపారు. శంకరయ్య మల్యాల, బోయినపల్లి, గోపాల్ పూర్, మంథని, జమ్మికుంట, లక్కారం ప్రభుత్వ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేసిన సమయంలో ఎంతో మంది విద్యార్థులను రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేసి ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపారు. పూర్వ విద్యార్థులలో ఎంతో మందిని ప్రస్తుతం పోలీసులను, ఫిజికల్ డైరెక్టర్లను తయారు చేశారు శంకరయ్య మృతి తెలుసుకున్న పూర్వ విద్యార్థులు, మిత్రులు, సన్నిహితులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురైయ్యారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నామని గ్రామస్తులు, మిత్రులు, పూర్వ విద్యార్థులు తెలిపారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ ప్రారంభం

### - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

**డోర్నకల్/మరిపెడ జూన్ 23(నినాదం న్యూస్):** ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ 2025-26 టెన్త్ క్లాస్ మరియు ఇంటర్ దూరవిద్య తెలంగాణ ఓపెన్ స్కూల్ ప్రవేశాల ప్రారంభం అయినట్టు జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల అసిస్టెంట్ కోఆర్డినేటర్ జనార్దన్ చారి తెలిపారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా పదో తరగతి మరియు ఇంటర్మీడియెట్ దూరవిద్య ప్రవేశాలు ప్రారంభం అయ్యాయి.12 జూన్ 2025 నుండి 11జూలై 2025 వరకు అడ్మిషన్ చేసుకోనుటకు అవకాశం ఇచ్చారు. పదవ తరగతి చదవని వారు చదివి ఫెయిల్ అయిన వారు 10వ తరగతి అడ్మిషన్ తీసుకోగలరు.మరియు పదవ తరగతి పాస్ అయి ఇంటర్ చదవని విద్యార్థులు ఇంటర్లో అడ్మిషన్ తీసుకోగలరు.కావున అభ్యర్థులు మీ జీవితంలో ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకోని మీ పై చదువులు చదివి ఉద్యోగ అవకాశాలను అందుకోగలరు..

- పదవ తరగతికి కావలసిన సర్టిఫికెట్లు

1)టిసి(ఒరిజినల్) లేదా తహిల్దార్ ఇచ్చిన బర్త్ సర్టిఫికెట్2)కుల ధ్రువీకరణ పత్ర%శీ% 3) ఆధార్ కార్డు అన్ని రెండు సెట్ల జిరాక్స్ 4)రెండు ఫోటోలు.

- ఇంటర్మీడియట్

1)టెన్త్ క్లాస్ మెమో2)టి సి 3)కుల ధ్రువీకరణ పత్రం 4) ఆధార్ కార్డు5) రెండు ఫోటోలు కావాలి. 2025-26 విద్యాసంవత్సరంలో పదో తరగతి,ఇంటర్ కోర్సు దరఖాస్తు చేసుకోగలరు.ప్రవేశాల కోసం సంబంధిత ధ్రువపత్రాలతో మరిపెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ కోఆర్డినేటర్ అనంత రావు,అసిస్టెంట్ కోఆర్డినేటర్ జనార్ధనాచారిని 7729967711 నందు సంప్రదించగలరని కోరారు..

## మల్లారం కార్యదర్శిని పరామర్శిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మల్హార్ జూన్ 23 (నినాదం న్యూస్) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండల కేంద్రం మల్లారం గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీ చేలక రాజు తండ్రి చేలక కాంతయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిగా మల్లారం గ్రామం నుండి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నేరేడు కొమ్మ రాజేశ్వరరావు, మాజీ ఎంపిటిసి భూక్య రాజు ,నాయక్ మేచినేని ఆగారావు, లింగన్నపేట శ్రీధర్ ,మేకల రాజయ్య, లింగన్నపేట శ్రీను, రేషన్ డీలర్లు మరియు కారోబార్ శ్రీకాంత్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రమర్శించారు.

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం గోళ్ళ రాజేంద్రప్రసాద్

### 40 సార్లు రక్తదానం రాజేంద్రప్రసాద్



**వరంగల్ జూన్ 23 ( నినాదం న్యూస్ ) :** అవసరం కోసం స్నేహం చేసే ఈ రోజులలో, డబ్బులు ఉంటేనే చెంతకు చేరే బంధువులు ఉన్న ఈ రోజులలో, మా ఇంటికి వస్తే ఏం తెస్తారు.. మీ ఇంటికి వస్తే ఏమిస్తారు అని ఎదురుచూసే ఈరోజుల్లో ఏమీ ఆశించకుండా ఒకరికి సాయం చేయడం అంటే ఆశ్చర్యంగానే అనిపిస్తుంది. అలాంటిది కనీసం పరిచయమైన లేని వ్యక్తుల కోసం అసలు చూసి కూడా ఉండని వ్యక్తుల కోసం సహాయం చేయడం అంటే మామూలు విషయం కాదు. అలాంటి ఇలాంటి సాయం కాదు ఋణమో తృణమో కాదు ఏకంగా ప్రాణదానం చేసినాడు వరంగల్ జిల్లా మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గోళ్ల రాజేంద్ర ప్రసాద్ . హైదరాబాద్ చిరంజీవి బ్లడ్ బ్యాంకులో 40వ సారి రక్తదానం చేశాడు. అసలు తానే రాజేంద్ర ప్రసాద్ అని తానే తమ వారికి ప్రాణదానం చేసినాడని రక్తదానం చేసినాడని పేషంట్లకు గానీ వారి బంధు మిత్రులకి గాని తెలియని సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఒకసారి రక్తదానం చేస్తే ఆ రక్తం ముగ్గురికి ప్రాణం పోస్తుంది అని నిపుణులు చెబుతుంటారు. ఈ సందర్భంగా ఓ విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా గోళ్ళ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తాను చిన్ననాటి నుంచి సినీ నటుడు చిరంజీవి అభిమానిని అని చిరంజీవి ని ఆదర్శంగా తీసుకొని తాను రక్తదానం చేయడం, బంధుమిత్రులతో కలిసి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం ప్రారంభించినట్లు తెలియజేశారు. ఇప్పటివరకు ఎన్నో రక్తదాన, అవయవదాన కార్యక్రమాలు నిర్వహించాము. ఎంతో సంతృప్తిగా ఉందన్నారు. ఇప్పటికీ 40 సార్లు రకదానం చేశానని ఇకపై కూడా ఆపదలో ఉన్నవారికి సహాయ సహకారాలు అందించడానికి ఎప్పుడు సిద్ధమే అంటున్నారు. ఇంకా ప్రజలలో రక్తదాన అవగాహన ఎంతో అవసరం ఉందన్నారు. చాలామంది తమకు, తమ బంధు మిత్రులకి ఆప్తులకు రక్తం అవసరం కలగ గానే తనకి ఫోన్ చేసి రక్తం కావాలని అడుగుతుం టారని అలా వారి అవసరాలు తీరిన తర్వాత మళ్లీ ఎవరికి కూడా సహాయం చేయడానికి ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 18 సంవత్స రాలు నిండిన యువతీ-యువకులు, ఆరోగ్యంగా ఉన్న అందరూ రక్తదానం చేయవచ్చు. రక్తదాతలు, రక్తదానం చేసేముందు అందుకు అవసరమైన అన్ని పరీక్షలు చేసుకుని రక్తనిధుల వారు రక్తం తీసుకుం టారు అని తెలియజేసినారు. రక్తదానం చేయడానికి ఏమీ సంకోచించవలసిన అవసరం లేదన్నారు. ఒక సారి రక్తదానం చేస్తే ముగ్గురికి ప్రాణదానం చేసిన వారము అవుతామన్నారు. ప్రాణదాత అని డాక్టర్ ను పిలుస్తుంటారు ఆ కోవకి చెందినవారు రక్తదాతలు అని కొనియాడారు.

## మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**చింతపల్లి,జూన్ 23(నినాదం న్యూస్):** మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని డి.ఎస్.పి. బిక్షపతి రావు అన్నారు. మండలంలోని కురుమేడు, వీటి నగర్ గ్రామాల్లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో జూన్ 26న మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని సోమవారం ఆయా పాఠశాలల విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల ప్రభావం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత గంజాయి వంటి డ్రగ్స్ కు దూరంగా ఉంటూ సన్మార్గంలో నడవాలన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోరాదని ఆయన హితవు పలికారు. మత్తు పదార్థాలకు బానిసలుగా మారిన యువత తల్లిదండ్రులు మానసిక శోభకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన పట్ల దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలల ఉపాధ్యాయులు ప్రతిరోజు మాదకద్రవ్యాల వాడకం వల్ల జరిగే దుష్పరినామాల పై వివరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఎం.రామ్మూర్తి, మండల విద్యాధికారి అంజయ్య తోపాటు పోలీస్ సిబ్బంది ,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## స్కీముల పేరుతో భారీ మోసం



**నల్లగొండ ప్రతినిధి జూన్ 23 ( నినాదం న్యూస్):** ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకున్నారు. నెల నెల లక్కీ డ్రా పేరిట విలువైన బహుమతులను ఆశ చూపారు. ఊరూరా ఏజెంట్లను పెట్టుకుని మరి కోట్ల రూపాయలు కొల్లగొట్టటమే టార్గెట్ గా పెట్టుకున్నారు. డ్రా పూర్తయిన వాయిదాలు చెల్లించిన సభ్యులకు వస్తువులు ఇవ్వకుండా శఠగోపురం పెట్టారు ముగ్గురు. వారి ఉచ్చులో చిక్కి మోసపోయిన బాధితులు న్యాయం చేయాలంటూ పోలీసులు చుట్టు తిరుగుతున్నారు.నల్గొండ జిల్లా మిర్యాలగూడ కు చెందిన కె.కోటేశ్వరరావు, కే.నరేష్, బి.శ్రీనివాస్ అనే ముగ్గురు వ్యక్తులు పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఆర్కే ఎంటర్ ప్రైజెస్ పేరిట దుకాణం తెరిచారు. అదృష్టం బాగుంటే లక్కీ డ్రాలో విలువైన కార్లు, బైక్లు, బంగారు నగలు అన్ని మీవేనంటు ఊదరగొట్టారు. 15 నెలల కాలపరిమితి నెలకు వెయ్యి ప్రతి నెల లక్కీ డ్రాలో మీరే విజేతలని పదిమంది ఏజెంట్ల ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రచారం చేశారు. మొత్తం మీద 2,600 మందిని సభ్యులుగా చేర్చుకున్నారు. మొదట కొంతమందికి గిఫ్టులు అందించి నమ్మించారు. ఆ తర్వాత టార్గెట్ రీచ్ కాగానే బోర్డు తిప్పేసి పత్తా లేకుండా పోయారు. మొత్తం మీద ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లక్కీ డ్రా పేరిట అమాయక ప్రజల నుండి (రూ.3.90కోట్లు)మూడు కోట్ల, తొంభై లక్షలకు పైగా కొల్లగొట్టినట్టు తెలిసింది. డ్రా ముగిసి 6 నెలలు అవుతున్న గెలిచిన గిఫ్టులు రాకపోవడంతో మోసపోయామని గ్రహించిన ఏజెంట్లు, సభ్యులు న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించారు. పోలీసుల అదుపులో ఉన్న సదరు కేటుగాళ్లు రాజకీయ పలుకుబడితో బాధితులతో రాజీ చేసుకునే ప్రయత్నంలో ఉన్నట్టు తెలుస్తుంది.

## మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును అంధకారం చేసుకోకండి



**మహాదేవపూర్ జూన్ 23, ( నినాదం న్యూస్):** మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని మహాదేవపూర్ సీఐ రాంచందర్ రావు అన్నారు. సోమవారం అంతర్జాతీయ మాదకాద్రవ్య దుర్వినియోగం రవాణా వ్యతిరేక దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్లో జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని మత్తు పదార్థాలకు బానిసై తమ ఉన్నత భవిష్యత్తును పాడు చేసుకోవద్దని ఆయన సూచించారు. కష్టపడి చదివి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు విక్రయిస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్, రెండవ ఎస్ ఐ నాందేవ్, పి ఎస్ ఐ సాయి శశాంక్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిగ్నల్స్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

### -సిటిజన్ రైట్స్ ఫోరం అధ్యక్షులు డి.రవిప్రసాద్



**వనపర్తి ప్రతినిధి, జూన్ 23 (నినాదం న్యూస్)** వనపర్తి పట్టణ కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్, స్పీడ్ బ్రేకర్లు వెంటనే ఏర్పాటు చేయాలని సిటిజన్ రైట్స్ ఫోరం అధ్యక్షులు డి.రవిప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు గంధం పరంజ్యోతి లు కోరారు. సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి అనేకమంది వాహనదారులు వారి అవసరాల దృష్ట్యా జిల్లా కేంద్రానికి వస్తూ పోతూ ఉంటారని అన్నారు. ఈ నేపథ్యంలో వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌక్, అంబేద్కర్ చౌక్, పొట్టి శ్రీరాములు చౌరస్తా, గాంధీ చౌక్, వివేకానంద చౌరస్తా, భగీరథ చౌరస్తా లలో ట్రాఫిక్ సిగ్నల్స్, స్పీడ్ బ్రేకర్లు లేక పోవడంతో కొందరు వాహనదారులు అతివేగంగా,అడ్డగోలుగా వాహనాలను నడపడం ద్వారా అనేకమంది ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని చెప్పారు. ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటున్నారని, అంతేకాకుండా పట్టణంలోని వ్యాపార సముదాయాల ముందు రోడ్లపై బైకులను అస్తవ్యస్తంగా పార్కింగ్ చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు

## మాదక ద్రవ్యాల పట్ల బానిస కాకూడదు




**ఎల్కతుర్తి.జూన్23(నినాదం న్యూస్):** మాదకద్రవ్యాల పట్ల బానిసలు కాకూడదని ఎస్సై అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ నుండి బస్టాండ్ కూడలి వరకు ప్రజలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇటీవల గ్రామాల్లో విద్యార్థులు గంజాయి మత్తులో ఉంటున్నారని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు వ్యవసాయం చేసుకుంటూ తమ పిల్లలు ఏం చేస్తున్నారో గమనిస్తే లేరు అన్నారు. ఎన్ని పనులు ఉన్నప్పటికీ పిల్లలు ఏం చేస్తున్నారో చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. ఒకసారి మత్తు అలవాటు పడిన వాడు వావివర్సలు లేక, ఎలాంటి దారుణానికైనా ఒడి కడతాడని తెలిపారు. గంజాయి అమ్మిన, కొన్న చట్టరీత్యా కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామాల్లో గంజాయి అమ్మిన విషయం తెలిస్తే తమకు సమాచారం అందించాలన్నారు. తెలిపిన విషయాన్ని గోప్యంగా ఉంచుతామన్నారు. ఆయన వెంటనే, హెడ్ కానిస్టేబుల్ విటల్, పోలీస్ సిబ్బంది బక్కయ్య, ఉమెన్ రైట్స్ కమిటీ సభ్యులు, లోకిని స్వరూప, అంబాల స్వరూప, తదితరులు ఉన్నారు.

## ఆక్రమణకు గురైన డొంకను సర్వే చేయాలి



**కోదాడ (అనంతగిరి),జూన్ 23(నినాదం న్యూస్):** ఆక్రమణకు గురైన డొంక కాలువను సర్వే చేయాలని సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం అజ్మీర తండా గ్రామస్తులు పేర్కొన్నారు. ఇదే విషయమై గ్రామస్తులు భూ భారతి లో సైతం ఎమ్మార్వో కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ... అజ్మీర తండా నుండి బొజ్జగూడెం దారిలో గల డొంక కాలువ గతంలో వినియోగంలో ఉందని, కాలక్రమమైన కనుమరుగైందని, దీంతో గ్రామంలో వాడినటువంటి వ్యర్థపు నీరు డొంక డ్రైనేజీ లేకపోవడంతో నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లడంతో పాటు పొలంలోకి వెళుతున్నాయని వారు ఆరోపించారు. దీంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే అధికారుల స్పందించి పూర్తిస్థాయిలో సర్వే చేసి ఆక్రమణకు గురైన డొంకను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.

## గో ఆధారిత సేద్యం సమాజానికి శ్రేయస్కరం

**చింతపల్లి, జూన్ 23( నినాదం న్యూస్) :** గో ఆధారిత సేద్యం సమాజానికి ఎంతో శ్రేయస్కరమని ప్రకృతి వ్యవసాయ విధాన సాధకులు, ప్రచారకులు విజయ రామ్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ్య ఆధ్వర్యంలో సోమవారం గో ఆధారిత వ్యవసాయ విధానం పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ విధానం, వాననీటి సంరక్షణ పట్ల సమగ్రంగా వివరించారు. ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడం కోసం ప్రతి ఒక్కరూ గో ఆధారిత వ్యవసాయం చేయాలన్నారు.భూ మాతను, గో మాతను రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు. భూమి మీద గోవులు లేని రోజున ఈ ప్రపంచమే ఉండబోదని ఆయన అన్నారు.భారతీయ సంస్కృతిలో గోవుకు ప్రముఖ స్థానం ఉందన్నారు. గోవును హిందువులు గోమాతగా పూజిస్తారని, తద్వారా పాడిపంటలు వృద్ధి చెంది దేశం సస్యశ్యామలం అవుతుందన్నారు.రసాయనాలు లేకుండా పండించిన పంటలను వినియోగించడం ద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. జీవామృతం ఉపయోగించి నేలను సుసంపన్నం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు తమ అనుభవాలను వివరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.జయచంద్ర మోహన్, ఫౌండేషన్ - చైర్మన్ శివకుమార్, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు,మండల వ్యవసాయ అధికారిని శ్రావణ కుమారి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కోశాధికారి ఊరే కృష్ణయ్య, గోశాల పర్యవేక్షకులు కుంభం పుల్లారెడ్డి, తడకమళ్ళ శ్రీనివాస్, ఏ ఈ ఓ ప్రియాంక,వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు సరిపడ ఎరువులు, విత్తనాలు అందించాలి




**నర్సంపేట, జూన్ 23(నినాదం న్యూస్):** ప్రస్తుత వ్యవసాయ సీజన్లో రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులు, రుణాలు, పరికరాలు సరిపడా అందించే విధంగా సమగ్ర ప్రణాళిక రూపొం దించి భూసార పరీక్షలు నిర్వహించడంలో ప్రభుత్వ యంత్రాంగం చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్,రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వల్లపు ఉపేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య అధ్యక్షతన వరంగల్ ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో ప్రస్తుతం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలు పరిష్కార మార్గాలు చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కోటిన్నర ఎకరాల్లో సాగు అయ్యే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా విత్తనాలు ఎరువులు సమకూర్చడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. నాణ్యతలేని నకిలీ విత్తనాలు మార్కెట్లో చలామణి అవుతున్నాయని,రైతాంగం తెలియక మోసపోతున్నారన్నారు. గత సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6 లక్షల ఎకరాల్లో నాణ్యతలేని విత్తనాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతుల పంటల పెట్టుబడి కోసం పంట రుణాలను అందించే విధంగా రుణ ప్రణాళికను సైతం ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విత్తన కంపెనీలపై కనీస పర్యవేక్షణ లేదన్నారు. రైతుల భూములను పరిశీలించి భూసార పరీక్షలు కూడా చేయక పోవడం అన్యాయ మ న్నారు. రాష్ట్రంలో పది లక్షల మంది రైతులు భూ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఇంతవరకు పరిష్కరించలేదన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు.

మంగళవారం, తెలంగాణ
24 జూన్ 2025

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం


## విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

• దమ్మాయిగూడ విద్యుత్ ఏఈ



జవహర్ నగర్ జూన్ 23 (నినాదం న్యూస్): 11 కెవి జవహర్ నగర్ ఫీడర్ పరిధిలోని చెట్ల కొమ్మలు కత్తిరించడం, విద్యుత్ లైన్ల మెయింటెనెన్స్ పనుల కారణంగా అంబేద్కర్ నగర్, అంబేద్కర్ నగర్ ఫేస్ 1, అంబేద్కర్ నగర్ నరసింహ కాలనీ, అంబేద్కర్ నగర్ రాజన్న కాలనీ, అంబేద్కర్ నగర్ నాచారం ఫైర్ విక్టిమ్ కాలనీ, అంబేద్కర్ నగర్ మేస్త్రి సంగం, అంబేద్కర్ నగర్ దొండ తోట, అంబేద్కర్ నగర్ సత్యనారాయణ కాలనీ, జన్మభూమి నగర్ ,ప్రగతి నగర్ ,వాటర్ ట్యాంక్, బి జె ఆర్ నగర్, నేతాజీ డిఫెన్స్ కాలనీ ,ఎన్టీఆర్ నగర్, చెన్నపురం, గబ్బిలాల పేట, కెసిఆర్ నగర్ ఫేస్ 1, కేవిఆర్ కాలనీ, రిజిస్ట్రేషన్ కాలనీ, మజీద్ లైన్, న్యూ దేవేందర్ నగర్, తదితర ప్రాంతాల్లో ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ పనుల మెయింటెనెన్స్ కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు సహకరించాలని దమ్మాయిగూడ విద్యుత్ ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఓ ఇంటివాడైన బండి సంజయ్

• బ్యాంకు రుణంతో పాత ఇంటిని కొనుగోలు చేసిన కేంద్ర మంత్రి
• ఆ చిన్న ఇల్లు విలువ రూ.98 లక్షలు
• అందులో బ్యాంకు లోన్ రూ.85 లక్షలు
• రిజిస్ట్రేషన్ ఆఫీసుకు విచ్చేసిన కేంద్ర మంత్రి సంజయ్

కరీంనగర్, జూన్ 23(నినాదం న్యూస్): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తొలిసారి ఓ ఇంటిని కొనుగోలు చేశారు. సుదీర్ఘ కాలంగా రాజకీయాల్లో కొనసాగుతున్న బండి సంజయ్ రెండు సార్లు కార్పొరేటర్ గా, రెండు సార్లు ఎంపీగా గెలిచారు. ప్రస్తుతం కేంద్ర మంత్రిగా కొనసాగుతున్నారు. అయినప్పటికీ ఇంతకాలం తన అత్తమ్మ నివాసంలోనే ఉంటున్నారు.



తన పేరిట ఒక్క ఆస్తి కూడా లేదు. ఈ నేపథ్యంలో కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయం పక్కనున్న రెండు గుంటల స్థలం కలిగిన పాత నివాసం అమ్మకానికి రావడంతో రూ.98 లక్షలు వెచ్చించి కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన మొత్తంలో రూ.85 లక్షలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి రుణం తీసుకున్నదే. సంజయ్ సతీమణి అపర్ణ ఎస్ బీఐ ఆఫీసర్ కూడా కావడంతో బ్యాంకు లోన్ తో ఆ ఇంటిని కొనుగోలు చేయడం గమనార్హం. అందులో భాగంగా సోమవారం రోజున కరీంనగర్ లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి విచ్చేసిన బండి సంజయ్ ఆ ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు తీసుకున్నారు. మరోవైపు తొలిసారి చిన్న ఇంటిని కొనుగోలు చేసిన బండి సంజయ్ఎంపీ కార్యాలయానికి వచ్చిన నాయకులు, కార్యకర్తలకు ఆ ఇంటిని చూపించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేయడం కన్పించింది. ఒక్కసారి కార్పొరేటర్ గా, ఎమ్మెల్యేగా గెలిస్తేనే వందల కోట్ల రూపాయలు ఆస్తులు కూడబెట్టుకోవడం చూస్తున్నాం. బినామీ పేర్లతో వేల కోట్ల ఆస్తులను దాచుకోవడం చూశాం. కానీ సుదీర్ఘ కాలం రాజకీయాల్లో కొనసాగుతున్న మా సంజయన్న మాత్రం ఇప్పటి వరకు చిల్లిగవ్వ కూడా సంపాదించుకోకుండా పార్టీకి, కార్యకర్తల కోసం ఖర్చు చేశారు. ఇన్నాళ్లకైనా ఓ ఇంటి వాడైనందుకు సంతోషంగా ఉంది అంటూ సంజయ్ అనుచరులు వ్యాఖ్యానించడం విశేషం.

## బివిఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం





• విద్యతోనే సామాజిక అభివృద్ధి
• కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ (అనంతగిరి),జూన్ 23 (నినాదం న్యూస్): విద్య, వైద్య, సామాజిక రంగాల సేవల లక్ష్యంగా బివిఆర్ ఫౌండేషన్ ఏర్పాటు కావడం అభినందనీయమని, విద్యతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఉత్తమ్ అన్నారు. సోమవారం అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో...కాంగ్రెస్ నాయకులు బుర్ర ప్రమోద్ రెడ్డి జన్మదిన సందర్భంగా బివిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం విద్యా, వైద్య,వ్యవసాయ, సామాజిక రంగాలకు తొలి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణలో భాగంగా వేల కోట్ల రూపాయల నిధులను పాఠశాలల అభివృద్ధికి కేటాయించిందన్నారు. నేడు కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యానందిస్తుందన్నారు. బి వి ఆర్ ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఉన్నత స్థానాల్లో ఉన్నవారు తమ ఊరు కోసం కోసం ఎంతో కొంత చేయాలని సూచించారు. అన్ని దానాలో కన్నా విద్యాదానం ఎంతో గొప్పది అన్నారు. అనంతరండ్రగ్స్ వ్యతిరేక వారోత్సావాలలో భాగంగా పాఠశాలలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి,ఎంఈఓ శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి,మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు,గునుకుల గోపాల్ రెడ్డి,బుర్ర పుల్లారెడ్డి,కొండపల్లి వాసు,డేగ కొండయ్య,బాబు నాయక్,బుర్ర నర్సింహారెడ్డి,గుర్రం వెంకటరెడ్డి,వెంపటి వెంకటేశ్వరరావు,రాఘవరెడ్డి,బద్దం భద్రా రెడ్డి,నాగుల్ మీరా,దస్తగిరి,బివిఆర్ ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డితోనే సాక్ష్యం

• స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పనిచేయాలి
• ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి..
• అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు
• ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



మహేశ్వరం, జూన్ 23 నినాదం న్యూస్ : అచ్చంపేట మండలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు , ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. అచ్చంపేట మండలం కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం హాజపూర్ చౌరస్తా ఫంక్షన్ హాల్ లో ముఖ్య నాయకులు కార్యకర్తలు సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరైన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ సైనికులు పెద్ద ఎత్తున ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి.. ప్రజా పాలన ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క వ్యక్తికి అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిరంతరంగా ప్రజల కోసం పనిచేస్తుంది... స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి , అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇళ్లు రేషన్ కార్డులు పెన్షన్లు , రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి మరియు ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం , వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుంది వీటిని నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి.. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## టీయూసీఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం

• రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా కే.సూర్యం, ఎస్ఎల్ పద్మ ఏకగ్రీవ ఎన్నిక



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 23 (నినాదం న్యూస్) : టీయూసీఐ రాష్ట్ర మహాసభలు జయప్రదమయ్యాయి. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లి ఎన్.ఆర్ భవన్ లో విలేకరులు సమావేశం నిర్వహించారు. నూతన కమిటీని టియుసిఐ జాతీయ ఉపాధ్యక్షులు వనమాల కృష్ణ పరిచయం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కే.సూర్యం, ఎస్.ఎల్ పద్మ లు మాట్లాడుతూ టీయూసీఐ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలు నిజామాబాదులో జూన్ 21,22 తేదీలలో విజయవంతమయ్యాయన్నారు. మహాసభల జయప్రదం కోసం కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు, ముఖ్యంగా వివిధ రంగాల కార్మికులకు రాష్ట్ర కమిటీగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. టీయూసీఐ రాష్ట్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షులుగా కే.సూర్యం, రాష్ట్రం కార్యదర్శిగా ఎస్.ఎల్ పద్మ ఉపాధ్యక్షులుగా ఎం.నరేందర్, ఎం.హన్మేష్, జీ.రామయ్య, కే.రాజన్న, సీ.వెంకటేష్, సహాయ కార్యదర్శిగా ఎం.వెంకన్న, ముత్తన్న, వి.ప్రవీణ్, అరుణ్ కుమార్, యాకుబ్ షావలి, కోశాధికారిగా కిరణ్ లను రాష్ట్ర కమిటీ సభ్యులుగా 26 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రస్తుతం దేశంలో తెలంగాణ రాష్ట్రంలో ఎదురవుతున్న, ఎదుర్కొంటున్న సమస్యల పైన తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ సందర్భంగా మహాసభ భవిష్యత్ కార్యక్రమాన్ని చర్చించి ప్రకటించింది. జూలై 9 న కార్మిక సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సంస్థ నుండి అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చింది. జూలై 31 వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పైన, కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, కనీస పెన్షన్ 9 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, సకాలంలో వేతనాలు చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాన్ని అమలు చేయాలని, తదితర డిమాండ్లపై జిల్లా కేంద్రాలలో ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చింది. ఈ ప్రెస్ మీట్ లో టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్, సహాయ కార్యదర్శులు , ఎం.ముత్తెన్న, ఎం.వెంకన్న జిల్లా కార్యదర్శి ఎం.సుధాకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు రాజేశ్వర్, మల్లేష్, జిల్లా నాయకులు కిరణ్, రవి, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

• కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, జూన్23(నినాదం న్యూస్): ప్రజావాణి అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి అర్జీలు స్వీకరించారు.ఖమ్మం పట్టణం పంపింగ్ వెల్ రోడ్డు గ్రీన్ మార్కెట్ ప్రాంతానికి చెందిన కొప్పు ప్రభావతి, కొప్పు పద్మావతి, కొప్పు సంపత్ కుమార్ లు 30వ డివిజన్ సర్వే నెంబర్ 135, 136 లో తమ ముగ్గురికి 4716 చదరపు గజాల స్థలం ఉందని, ఇందులో 616 గజాలు నగర పాలక సంస్థ ఆక్రమించి పార్క్ కట్టారని, తమ భూములు తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ఖమ్మంకు రాస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.చింతకాని గ్రామానికి చెందిన పి. జగన్నాథం తాను నిరుపేద దివ్యాంగుడినని, తనకు సదరం సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి గ్రామానికి చెందిన సి.హెచ్. రామారావు సర్వే నెంబర్ 220 నందు 2 ఎకరాల 27 గుంటల వ్యవసాయ భూమి ఉందని, దీనిని కాలువ అలైన్మెంట్ కోసం సేకరణ చేశారని, మారిన అలైన్మెంట్ ప్రకారం ఒక ఎకరం 20 గుంటలు మాత్రమే స్వీకరించారని, సేకరించిన భూమిలో ఒక ఎకరం 7 గుంటల భూమి మిగిలిందని, దీనిని తిరిగి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ పరిశీలించి నివేదికను 7 రోజులలో అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కొణిజర్ల మండలం బొట్లకుంట గ్రామానికి చెందిన గుర్రం అమృతమ్మ తన భర్తకు అంగవైకల్యం ఉందని, తాము చాలా పేదరికంలో ఉన్నామని, తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణిలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో సిహెచ్. స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలు సహకరించాలి

• ఏర్పుమల్ల హెచ్ఎం వెంకట్ రెడ్డి



కొడంగల్, జూన్23 (నినాదం న్యూస్): గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి మహిళా సంఘాలు సహకరించాలని ఏర్పుమల్ల ప్రాథమికమైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. వెంకటరెడ్డి పేర్కొన్నారు. గ్రామంలో మహిళా సంఘ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో సంఘం సభ్యులు అందరూ తమ పిల్లలను చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాల బాధ్యత అంతా ప్రస్తుతం మహిళా సంఘాల చేతిలోనే ఉందని అదేవిధంగా పాఠశాల నమోదు పెంచడంలో కూడా మహిళా సంఘాలు మందుండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిసి, బుక్ కీపర్, మహిళా సంఘం నాయకురాలు, సభ్యులు అన్నారు.

## మోడీ సర్కార్ 11ఏండ్ల పాలన సుపరిపాలన, అభివృద్ధికి నిర్వచనం

• డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో నడుస్తున్న బిజెపి ప్రభుత్వం
• బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర



కరీంనగర్, జూన్ 23(నినాదం న్యూస్): భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ , జనసంగ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను, ఆలోచనలను అమలు చేస్తూ, దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దేందుకు బిజెపి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని , 11 ఏళ్ల మోడీ సర్కార్ దేశంలో క్రమశిక్షణ, సుపరిపాలన రెండింటిని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధికి కొత్త నిర్వచనాన్ని లిఖించిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. తిమ్మాపూర్ మండలం అలుగునూరు పరిధిలోని 134 పోలింగ్ బూత్ లో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలనుపురస్కరించుకొని ఆయనకు ఘన నివాళులు అర్పించి, మొక్కలు నాటారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఒక దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధానులు కుదరదు అనే నినాదంతో భారతదేశ సమగ్రత , ఐక్యత కోసం చారిత్రక పోరాటం చేశారన్నారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ త్యాగం , సిద్ధాంతాలు ప్రతి ఒక్కరిని స్ఫూర్తి నిస్తాయన్నారు. జమ్మూ కాశ్మీర్ ను భారతదేశంలో అంతర్భాగంగా మార్చేందుకు దేశాన్ని ప్రేరేపించి, ఒకే దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం కోసం, 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడి బలిదానమైన యోధుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. దేశ రాజకీయాలు , విధానాలు, జాతి ప్రయోజనాలు , విద్య, సాంస్కృతిక , జాతీయవాదం వంటి రంగాలలో ప్రత్యేక ముద్ర వేసిన గొప్ప నాయకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అన్నారు . శామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో బిజెపి ప్రభుత్వం కొనసాగు తుందన్నారు. గత దశాబ్ద కాలంలో మోడీ సర్కార్ సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్ సబ్ కా వికాస్ సబ్ కా ప్రయాస్ అనే మంత్రాన్ని అనుసరించి అన్ని మతాలు, కులాల ప్రజల హక్కులను సాధించడానికి, కాపాడడానికి బిజెపి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. సామాజిక న్యాయం, జాతీయ ఐక్యత, ముక్కలుగా కనిపించని గొప్ప భారతదేశాన్ని శ్యామ ప్రసాద్ ముఖర్జీ కోరుకున్నారని,బిజెపి మోడీ ప్రభుత్వం ఆయన చూపిన బాటలోనే కొనసాగుతుందని తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం విత్తన చట్టాన్ని తీసుకురావాలి




• ఎఐకెఎంఎస్ డిమాండ్

నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 23 (నినాదం న్యూస్) : కేంద్ర ప్రభుత్వం విత్తన చట్టాన్ని తీసుకరావాలని ఎఐకెఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ కి మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా ఎఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు ఆకుల పాపయ్య మాట్లాడుతు జిల్లాలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనది రైతుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. రైతుకు ఈ సీజన్ లో విత్తనం ముఖ్యమైనది ఈనాటికి ప్రభుత్వం మూడు శాతం విత్తనాలను మాత్రమే సప్లై చేస్తే ప్రైవేట్ విత్తన కంపెనీలే విత్తనాలను అందించే దాంట్లో పై చేయిగా ఉందన్నారు. వారిచ్చే విత్తనాలు నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్ర నష్టాలకు గురై లక్షల రూపాయలు నష్టపోతున్నారని ప్రభుత్వం విత్తనం చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలి. తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా రైతులకు సరిపడా విత్తనాలను నాణ్యమైన అందించాలని, ప్రభుత్వం తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థకు ఇవ్వాల్సిన 450 కోట్ల రూపాయలు అందించి ఆ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని వారన్నారు. జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతు రైతులకు ఈ సీజన్కు ప్రభుత్వం 18 రుణాలు అందించాలంటే కేవలం 12 శాతం కూడా రైతు బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వకపోవడంతో, వారు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారని అన్నారు. అసలు బ్యాంకర్లు రైతులను అప్పు ఎగ్గొట్టే వారిగా నేరస్తులుగా చూస్తున్నారని, అన్నం పెట్టే రైతును అవమానించడం ఇది సరికాదన్నారు. కచ్చితంగా 18 శాతం రుణాలు అందించి వారికి అండగా ఉండాలని వారన్నారు. జిల్లాలో మూతపడిన చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. రైతులను మోసం చేస్తుందన్నారు. ఎన్ఎస్ఎఫ్ తో పాటు ఎన్సీఎస్ ఎఫ్ సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీ తెరిపించాలని, దాన్ని బెల్లం కేంద్రంగా మార్చి ప్రభుత్వమే నడిపించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డిశెటి సాయరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు అగ్గు ఎరన్న, సాయిలు, దేవస్వామి, శ్రీనివాస్ రెడ్డి,దేవన్న,గోపాల్, కొట్టె గంగాధర్, బుచ్చన్న, సాయినాథ్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.